క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ నాయకుడికి పరామర్శ



పొన్నూరు: మండలంలోని వల్లభాపుపాలెంకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు బాపట్ల సాయిబాబు మహానేత వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు పొన్నూరు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. సమాచారం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న సాయిబాబును పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



పెదకాకాని: అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన నంబూరు శివార్లలో సోమవారం చోటు చేసుకుంది. గుంటూరు జిల్లా పెదకాకాని మండలంలోని నంబూరు అడ్డరోడ్డు నుంచి గ్రామంలోనికి వెళ్లే మార్గంలో ఉన్న పొగాకు గోడౌన్ వెనుక మృతదేహం ఉన్నట్లు స్థానికులు, సచివాలయ ఉద్యోగుల ద్వారా పోలీసులకు సమాచారం అందింది. సుమారు 30 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి శరీరంపై నల్లని నైట్ ఫ్యాంట్ మాత్రమే ఉంది. మృతుని రెండు చేతులపై పచ్చబొట్లు ఉన్నాయి. కుడి చేతికి కాశీ దారం ఉండటంతో పాటు ఛాతీపై కవిత అని ఇంగ్లీషులో రాసి ఉంది. మృతదేహం ఉన్న తీరును బట్టి ఎక్కడో హత్య చేసి రోడ్డు పక్కనే ఉన్న నిర్మానుష్య ప్రదేశంలో మృత దేహాన్ని పడవేసి ఉంటారని భావిస్తున్నారు. సంఘటనా స్థలానికి క్లూస్ టీం సభ్యులు చేరుకుని వేలిముద్రలు సేకరించారు. మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లేకుండా చేయడాన్ని బట్టి అనుమానాస్పద మృతిగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ విభాగానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కె వీరాస్వామి తెలిపారు.

మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

పెదకాకాని: మహనీయుల అడుగుజాడల్లో నడుచుకోవాలని మాజీ సర్పంచి భోజంకుల ఏసోబు అన్నారు. పెదకాకాని మండలంలోని తంగెళ్లమూడి గ్రామంలో సోమవారం రాత్రి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి బద్దెపూడి రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అహర్నిశలు శ్రమించారన్నారు. విద్య, వ్యవసాయం, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. పేదవారు ఇబ్బందులు పడకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా విద్యావంతుల్ని చేశారన్నారు. ఉచిత విద్యుత్ ఇచ్చి రైతులను ఆదుకోవడంతో పాటు ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్‌లు ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలిచారని కొనియాడారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కత్తిరించి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

శారదామాత జీవితం ఒక అదుతం

నగరంపాలెం: బృందావన్‌గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై సోమవారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సాహిత్య కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ పాలకవర్గం అధ్యక్షులు సిహెచ్.మస్తానయ్య, సంయుక్త కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. సభకు సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ తూనుగుంట్ల రాధాభాయి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బోధమయ ప్రాణ మాతాజీ మాట్లాడుతూ శారదాదేవి జీవితం ఒక అద్భుతం అని అన్నారు. సాహితీవేత్త డాక్టర్. వి.నాగరాజ్యలక్ష్మీ, పూల విజయలక్ష్మీ, పద్మలత పాల్గొన్నారు.

ఒలంపియాడ్‌లో భాష్యం విద్యార్థి ప్రతిభ

గుంటూరు ఎడ్యుకేషన్: అంతర్జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు సత్తా చాటుతున్నారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ పేర్కొన్నారు. చంద్రమౌళీనగర్‌లోని మెయిన్ క్యాంపస్‌లో సోమవారం అంతర్జాతీయస్థాయి ఒలంపియాడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థి తేజేష్‌ను అభినందించారు. 2023–24 విద్యాసంవత్సరంలో నిర్వహించిన ఎస్ఓఎఫ్ నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ చూపిన భాష్యం విద్యార్థి తేజేష్ కాకర్ల 146వ ర్యాంకుతో పాటు జోనల్ స్థాయిలో రెండో స్థానంలో నిలిచి రజత పతకం, నగదు బహుమతి గెలుపొందినట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. భాష్యం మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ కృష్ణకిషోర్, లిటిల్ ఛాంప్స్ ప్రిన్సిపాల్ శిరీష పాల్గొన్నారు.

జన హృదయ నేత డాక్టర్ వైఎస్సార్



అంబేడ్కర్ సెంటర్‌లో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న అంబటి మురళీకృష్ణ, నాయకులు



పొన్నూరు పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతిలో పాల్గొన్న అంబటి మురళీకృష్ణ, నాయకులు



కొమ్మూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

- వైఎస్సార్ సీపీ పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ
- వాడవాడలా ఘనంగా మహానేత డాక్టర్. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు

పొన్నూరు: పొన్నూరు నియోజకవర్గంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. పెదకాకాని, చేబ్రోలు, పొన్నూరు మండలాల్లో వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, అభిమానులు మహానేత వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి పంచిపెట్టారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాష్ట్రానికి వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడారు.

పొన్నూరు పట్టణంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ కార్యాలయం, అంబేడ్కర్ సెంటర్, కూరగాయల మార్కెట్, నిడుబ్రోలుతో పాటు పలు వార్డులు, గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణతో పాటు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ ప్రజారంజక పాలనతో జనహృదయ నేతగా గుర్తింపు పొందారన్నారు. ప్రజాసేవే పరమావధిగా నిత్యం ప్రజల బాగోగుల కోసం పరితపించారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ఎంతో మందికి పునర్జన్మనిచ్చిందని, జలయజ్ఞం ఎంతోమంది రైతుల ఆత్మహత్యలను ఆపగలిగిందని కొనియాడారు. 108, ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్‌మెంటు వంటి అనేక సంక్షేమ పథకాలు అందించి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు వైఎస్సార్ అని కీర్తించారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భవనం పద్మలీల, సర్పంచ్ జాలాది యానాదిరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, డాక్టర్.రూత్‌రాణి, జాకబ్ పాల్, వడ్రాణం ప్రసాద్, బొనిగల రాజారావు, దేవరకొండ గోపి, నయాం బాష, గేరా సంజీవ్, షేక్.నాజర్, షేక్.షర్మిల, మూర్తిరాజు, అమిరినేని సాంబశివరావు, మల్లెలరాజు, అంబటి వెంకటేశ్వరరావు, సోమన్న దొర, షేక్.సుభాని, ఎండేటి వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

వడ్డిముక్కల గ్రామంలో వడ్రాణం రవి సుధాకర్ ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చింతగుంట సతీష్, నాగేశ్వరరావు, రవీంద్ర, సందీప్, చిట్టిబాబు, ఉదయ్, రాంబాబు పాల్గొని కార్యకర్తలు, అభిమానులకు పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు.

వాడ వాడలా మహానేత జన్మదిన వేడుకలు

కాకుమాను: మండలంలోని గ్రామాలలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి 75వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కొమ్మూరు ప్రధాన కూడలిలో మహానేత విగ్రహానికి మండల పార్టీ నాయకులు గేరా పున్నారావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పున్నారావు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిన మహానేత ఎప్పటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే దృఢ సంకల్పంతో 108 వాహనాలను ప్రతి మండలంలో ఏర్పాటు చేసి అనేక లక్షల మంది ప్రాణాలను కాపాడిన ఘనత రాజశేఖరరెడ్డికే దక్కుతుందని తెలిపారు. అనంతరం గ్రామ ప్రధాన కూడలి, మైనార్టీ కాలనీల్లో వైఎస్సార్ సీపీ జెండాలను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముజావర్ షేక్ లతీప్ అలీ, పొన్నూరు షేక్ కరిముల్లా, జయరాజు, మూకిరి ఇస్రాయేలు, కాకి భూషణం, షేక్ ఆరిఫుల్లా, షేక్ దరియా హుస్సైన్, మట్లపూడి సుభాని, ఖాదర్ జిలాని, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాకుమానులో..

మండల కేంద్రం కాకుమానులో పార్టీ మండల కన్వీనర్ నల్లమోతు శివరామకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దివారిపాలెంలో..

మండలంలోని పెద్దివారిపాలెం ఎస్సీ కాలనీలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వల్లూరి యోహోను, ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. మహానేత జయంతి సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కాకుమాను బీసీ కాలనీలో

మండల కేంద్రం కాకుమాను బీసీ కాలనీలో ఎంపీటీసీ–2 కానుగుల పరమేశ్వరరావు ఆధ్వర్యంలో మహానేత జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేట్ కట్‌చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలు

గుంటూరు రూరల్: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని మండలంలోని గ్రామాల్లో స్థానిక నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఏటుకూరులోని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని భారీ కేక్‌ను కట్‌చేసి, డాక్టర్ వైఎస్సార్ ప్రతిమకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఏటుకూరు గ్రామంలో..

ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఆళ్ళ రవిదేవరాజు ఆధ్వర్యంలో ఏటుకూరు గ్రామంలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చల్లావారిపాలెం గ్రామంలో..

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని రూరల్ మండలం ఎంపీపీ ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి తెలిపారు. మహానేత 75వ జయంతి వేడుకల్లో భాగంగా చల్లావారిపాలెం, వెంగళాయపాలెం, నల్లపాడు గ్రామాల్లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆనాడు రాజశేఖరుడు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే నేటికీ ప్రతి ప్రభుత్వం ఆచరిస్తుందంటే ఆయన ముందుచూపు, పేదల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో నల్లపాడు కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి, ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరాలులో..

అమరావతి రోడ్డు నగరాలులో నగరాలు డివిజన్ కన్వీనర్ ఆరిక శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. కేక్‌లు కట్‌చేసి స్వీట్లు పంచారు. పేదల కోసం రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కుమ్మర, శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ మండేపూడి పురుషోత్తం ఆధ్వర్యంలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.



వడ్డిముక్కలలో వైఎస్సార్‌కు నివాళులర్పించిన నాయకులు



కాకుమానులో వైఎస్సార్ విగ్రహం వద్ద స్థానిక నాయకుల నివాళి



ప్రత్తిపాడు పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి, నాయకులు

చేబ్రోలులో ఘనంగా మహానేత జయంతి



చేబ్రోలు వైఎస్సార్ జయంతి వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు

చేబ్రోలు: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు చేబ్రోలు మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని మహానేత వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రమైన చేబ్రోలులోని పాత పోలీసు స్టేషన్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైస్ ఎంపీపీ పసుపులేటి శ్రీనివాసరావు తదితర నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మహానేత వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పార్టీ నాయకులు కొనియాడారు. పార్టీ నాయకులు పల్లెపాటి కోటేశ్వరరావు, గుంటూరు శ్రీరెడ్డి, చేబ్రోలు నాగేశ్వరరావు, గోరే, పంచాయతీ వార్డు మెంబర్లు షరీఫ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. వేజండ్ల, గొడవర్రు, శలపాడు, వడ్లమూడి తదితర గ్రామాల్లో మహానేత వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆయా చోట్ల స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో వైఎస్సార్ స్థానం పదిలం

పెదకాకాని మండలంలో ఘనంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి



పెదకాకానిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న అంబటి మురళీకృష్ణ, నాయకులు



పెదకాకానిలో మాట్లాడుతున్న పొన్నూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంబటి మురళీకృష్ణ

పెదకాకాని: రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని పొన్నూరు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి అంబటి మురళీకృష్ణ అన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు పెదకాకాని మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ రాజశేఖరరెడ్డి పరిపాలన సాగిందన్నారు. తెలుగు ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. పార్టీ శ్రేణులంతా ఐకమత్యంతో సాగుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చిన రైతు బాంధవుడు, ఆరోగ్యశ్రీ ప్రధాత, 108 అంబులెన్స్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసిన విద్యా ప్రదాత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. ముందుగా పెదకాకాని ప్రధాన సెంటర్‌లోని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం వైఎస్ఆర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని కేక్ కత్తిరించి, మిఠాయిలు పంచిపెట్టారు. జయంతి వేడుకలు మండలంలోని నంబూరు, వెనిగండ్ల గ్రామాల్లో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కామినేని శ్రీనివాసరావు, గ్రామ సర్పంచి గోళ్ళ స్వరూపరాణి శ్యాం ముఖర్జీబాబు, ఎంపీటీసీ సభ్యులు షేక్ గుల్జార్, షేక్ షహనాజ్, షేక్ అబ్దుల్ లతీఫ్, సర్పంచ్‌లు పిట్టు శివకృష్ణారెడ్డి, వేల్పుల శ్రావణి, నాయకులు గోళ్ల జోసెఫ్, భీమవరపు విజయలక్ష్మి, కొండమడుగుల శ్రీనివాసరెడ్డి, వుయ్యూరు సతీష్‌రెడ్డి, మందాళ శివారెడ్డి, భీమవరపు కృష్ణారెడ్డి, చాగంటి మురళీమోహన్‌రెడ్డి, ఆలపాటి రాఘవ, సుంకర కృష్ణారెడ్డి, మురికిపూడి శేఖర్, షేక్ నజీర్, ఆరిఫ్, బంగారు బుజ్జి, బద్దెపూడి రమేష్, అమిరెప్రసాద్, కురగంటి సుధాకర్, సయ్యద్‌సుభాని, చింతా కుమారస్వామి, దయానంద్, తోటకూర వెంకటేశ్వరరావు, బండ్లమూడి బానుకిరణ్, ఏటిఎం భాషా, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన ర్యాలీ



విద్యార్థుల అవగాహన ప్రదర్శన

గుంటూరు ఎడ్యుకేషన్: పర్యావరణ పరిరక్షణ–పచ్చదనం ప్రాధాన్యం చాటుతూ సోమవారం లక్ష్మీపురం మెయిన్‌రోడ్డులోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల నుంచి ప్లకార్డులు చేత పట్టుకుని పెద్ద సంఖ్యలో విద్యార్థులు బృందావన్‌గార్డెన్స్, స్తంభాల గరువు వరకు ప్రదర్శన చేశారు. ప్రదర్శనను ప్రారంభించిన పాఠశాల కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఈనెల ఒకటో తేదీ నుంచి వారం రోజుల పాటు నిర్వహించిన వన మహోత్సవంలో తమ పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో పాటు మొక్కలు నాటాల్సిన ఆవశ్యకతను తెలియజేశారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వృక్షాలు లేని భూమికి జీవం ఉండదని, తద్వారా జీవకోటి మనుగడ సాధ్యపడదన్నారు. పాఠశాల కమిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సూర్యదేవర హనుమంతరావు, పాలకవర్గ సభ్యుడు గింజుపల్లి వరప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, ప్రిన్సిపాల్ జంపని పద్మజ, ప్రైమరీ ప్రిన్సిపాల్ కర్లపూడి పార్వతీదేవి, కోఆర్డినేటర్లు దుర్గాశ్యామ్, శ్రీదేవి పాల్గొన్నారు.

నేడు తెనాలిలో జగన్నాథ రథయాత్ర



ఆహ్వానపత్రికను ఆవిష్కరించిన సింహగౌరదాస్

తెనాలి: పట్టణంలో శ్రీజగన్నాథస్వామి రథయాత్ర మంగళవారం జరుగుతుందని ఇస్కాన్ టెంపుల్ తెనాలి ప్రతినిధి సింహగౌరదాస్ తెలియజేశారు. స్థానిక నాజరుపేటలోని ఇస్కాన్ టెంపుల్‌లో సహాయకులతో రథయాత్ర ఆహ్వాన పత్రికను సోమవారం ఆవిష్కరించారు. వివరాలను వెల్లడించారు. జగన్నాథపురిలో జరుగుతున్న రథయాత్ర మన తెనాలి నగరంలోనూ ఏటా జరుగుతోందని గుర్తుచేశారు. ఆరోజున స్వామివారు వీధిలోకి వచ్చి మనందరి కోసం దర్శనం ఇవ్వబోతున్నారని చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు స్థానిక శివాజీచౌక్‌లో యాత్ర ప్రారంభమవుతుందని, అక్కడనుండి గాంధీ చౌక్ మీదుగా రజకచెరువు, గంగానమ్మపేట, మెయిన్ రోడ్ నుంచి గాంధీ చౌక్, బోస్‌రోడ్డులోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు కొనసాగుతుందని వివరించారు. అనంతరం వాసవీ అమ్మవారి ఆలయంలో స్వామి సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. శాస్త్ర ప్రకారం ఎవరైనా రథంపై ఊరేగుతున్న జగన్నాథ్ స్వామిని దర్శించుకుంటే వాళ్లకు మంచి జరుగుతుందన్నారు. యాత్ర ఆద్యంతం హరినామ సంకీర్తన, వీధుల్లో ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు చేశామన్నారు. భారతీయ భక్తులే కాకుండా విదేశాలనుంచి కూడా వచ్చి మన తెనాలి నగర వీధిలో హరినామ సంకీర్తన చేస్తారని తెలియజేశారు. జానపద డప్పు వాయిద్యాలతో చాలా ఆకర్షణీయంగా ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి స్వామి దివ్యదర్శనాన్ని పొంది, రథం లాగి, ప్రసాదం స్వీకరించాలని కోరారు.

వ్యాధులతో జాగ్రత్తగా ఉండండి

తెనాలిఅర్బన్: వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని తెనాలి సహాయ మలేరియా అధికారి చెరసాని ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. రామలింగేశ్వరపేటలోని మమత నర్సింగ్ స్కూల్‌లో సోమవారం వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. దోమకాటు వలన ఎక్కువగా వ్యాధులు సంభవిస్తాయని, దోమలు కుట్టకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే వైద్యశాలలో చూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అందె బాల చంద్రమౌళి, సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ గుద్దంటి రవికుమార్, మమత స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ టి.రమేష్, ఉపాధ్యాయులు ఎం.సంధ్య, రాజ్యలక్ష్మి, నాగలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్లు దీపాల శ్రీనివాసరావు, బండారు మల్లేశ్వరరావు, తిరువీధుల రాంప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తిలోనే నిజమైన సంతృప్తి



అథహరున్నీసా, ఆమె తల్లిని సత్కరిస్తున్న షేక్ ఎండీ ఖాసిం, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు

గుంటూరు ఎడ్యుకేషన్: ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దడం ద్వారా నిజమైన సంతృప్తి లభిస్తుందని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ ఎండీ ఖాసిం పేర్కొన్నారు. చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పని చేస్తూ గత నెలాఖరున ఉద్యోగ విరమణ పొందిన షేక్ అథహరున్నీసాను సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విశ్రాంత హెచ్ఎం బడుగు విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి గౌరవ ప్రదమైన స్థానముందని, ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశిస్తున్న వారు అంకితభావంతో పని చేయాలని అన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాబియా బస్రీ అధ్యక్షతన విశ్రాంత హెచ్ఎం అథహరున్నీసాను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. కార్యక్రమంలో తూర్పు, పశ్చిమ ఎంఈఓలు నాగేంద్రమ్మ, జ్యోతికిరణ్ పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమావేశాన్ని నిర్వహించాలి

తెనాలిరూరల్: తెనాలి డివిజనల్ విద్యుత్ అధికారి కార్యాలయంలో గతంలో మాదిరి విద్యుత్ వినియోగదారుల సమావేశాన్ని నిర్వహించాలని ది తెనాలి పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘ సభ్యులు సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన సభ్యులు ఆయనకు ఈ అంశంపై వివరించారు. విద్యుత్ వినియోగదారుల సమావేశంలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను మినిట్స్ బుక్‌లో నమోదు చేసి కేవలం మూడు నుంచి ఐదు రోజుల్లోగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకునే వారని, ఏడాదిగా సమావేశం నిర్వహించిన దాఖలాలు లేవని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆర్థికసాయం

తెనాలి: పట్టణ నందులపేటకు చెందిన మామిడాల సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె మనవరాళ్లు మామిడాల వెంకటశివ నీలిమ, శివనివేదిత, శివ నిషాంతిలు సోమవారం బ్రాహ్మణ సంఘ నాయకులు చేతులమీదుగా ఆర్థికంగా వెనుకబడిన ఇంజినీరింగ విద్యార్థులకు రూ.50 వేలు అందజేశారు. ఆయా విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సాయం అందించారు. ఆర్థిక వెనుకబాటుతనంతో ఎవరూ చదువుకు దూరం కారాదనేది తమ బామ్మ ఆశయంలో భాగంగా తాము ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు సాయపడుతున్నట్టు శివనివేదిత తెలిపారు. సీతామహాలక్ష్మి చేసిన సూచన ప్రకారం ముగ్గురు మనవరాళ్లు ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడినట్టు బ్రాహ్మణ సంఘ నాయకులు వెల్లడించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత లక్కరాజు లక్ష్మణరావు మాట్లాడుతూ శివనివేదిత సోదరుల వితరణను అభినందించారు. వీరి స్ఫూర్తితో లాప్‌టాప్‌లు ఇచ్చేందుకు కొడవటికంటి కుమార్ ముందుకొచ్చారు. బ్రాహ్మణ సంఘ నాయకులు, పోతావఝల పురుషోత్తమ శర్మ, త్రిపురారిభట్ల దత్తాత్రేయ శాస్త్రి, పరాశరం వెంకట రాంగోపాల్, వడ్లమాని ఉమామహేశ్వరరావు, చెన్నాప్రగడ శ్రీనివాస్, దావులూరి శ్యాం, మామిడాల జ్ఞాన ప్రసూనాంబ, మహావాది సువర్ణ, పరాశరం లక్ష్మీ పద్మావతి పాల్గొన్నారు.